షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం



ఐకాన్ గ్లోబల్ స్కూల్లో క్రీడా పోటీలు ప్రారంభం 4




# సాగు సాయం రూ. 20 వేలు అందించాలి

- చంద్రబాబుది రైతు వ్యతిరేక ప్రభుత్వం
- ఇచ్చిన హామీలు నెరవేర్చటంలో విఫలం
- వినతిపత్రం తీసుకోవడానికి సైతం అధికారులు జంకుతున్నారు
- రైతులకు న్యాయం జరిగే వరకూ పోరాటం ఆగదు
- రైతుకు అండగా వైసిపి కార్యక్రమంలో వైసీపీ నేతలు
- డిఆర్వోకు వినతి పత్రం అందజేస్తున్న వైసిపి నాయకులు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 13)

ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన పెట్టుబడి సాయం రూ.20 వేలు అందించేందుకు వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వైసీపీ నాయకులు డిమాండ్ చేశారు. రైతుకు అండగా వైసిపి కార్యక్రమంలో భాగంగా స్థానిక అంబేద్కర్ భవనం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు వైసీపీ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం డిఆర్ఓకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వైసిపి ఒంగోలు పార్లమెంటు ఇంచార్జ్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ పాలనలో రైతు రాజ్యం సాగిందన్నారు. జగన్ పాలనలో రైతులు రాజులయ్యారన్నారు. చంద్రబాబు పాలన మాత్రం రైతులను పట్టించుకునే నాధుడే కరువయ్యారన్నారు. జగన్ ప్రభుత్వ కాలంలో రైతులకు 90 శాతం సబ్సిడీతో విత్తనాలు, ఎరువులు, పురుగులు మందులు అందించారన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతు సమస్యలను పరిష్కరించారన్నారు. పంటలను అత్యధికతలకు కొనుగోలు చేసి గిట్టుబాటు ధరలు కల్పించారు అన్నారు. అయితే చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులను పరిచారన్నారు. రబీ, ఖరీఫ్ సీజన్ దాటుతున్న ఇప్పటివరకు సాగు సాయం రూ.20 వేలు అందించలేదన్నారు. చంద్రబాబు నాయుడు రైతులను మోసం చేస్తున్నారన్నారు. శాంతియుతంగా ర్యాలీ చేసి జిల్లా అధికారులకు వినతిపత్రం ఇద్దామన్న అధికారులు కనీసం వినతిపత్రం తీసుకోవటానికి కూడా ముందుకు రావటం లేదు అని ధ్వజమెత్తారు. రైతులకు న్యాయం జరిగే వరకు వైసిపి అండగా ఉంటుందన్నారు. దర్శి ఎమ్మెల్యే, వైసీపీ జిల్లా అధ్యక్షులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ కూటమిది రైతుల పాలిట దగాకూరు ప్రభుత్వం అన్నారు. జగన్ రైతులకు అండగా ఉంటే, చంద్రబాబు రైతులను దూరంగా పెడుతున్నారన్నారు. జగన్రైతుల పంటలకు గిట్టుబాటుకు ధరలు అందిస్తే, చంద్రబాబు నాయుడు పాలెం లో పంటను కొనే నాదుడే కరువయ్యారన్నారు. సూపర్ సెక్స్ పథకాలలో ఒక్కటిని నెరవేర్చలేదన్నారు. రైతులకుసాగు సాయం అందించలేదన్నారు. పంటలకు ఉచిత ఇన్సూరెన్స్ పథకం ఏమైందని ప్రశ్నించారు. వెంటనే సాగు సాయం రూ.20 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర మాజీ మంత్రి సురేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతులను తీవ్ర ఇబ్బందులు గురిచేస్తూ పాలన సాగిస్తుంది అన్నారు. రైతులను గాలికి వదిలేసారు అన్నారు. అన్నదాత సుఖీభవ పథకం ఏమైందని ప్రశ్నించారు. ఒంగోలు కలెక్టర్ ఆఫీస్‌లో డిఆర్ఓకి వినతి పత్రం అందజేసిన వారిలోజిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ౹ర గొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్, కొండేపి ఇంఛార్జి ఆదిమూలపు సురేష్, ఒంగోలు ఇంఛార్జి చుండూరు రవి బాబు, మార్కాపురం ఇన్‌ఛార్జి అన్నా రాంబాబు, గిద్దలూరు ఇన్‌ఛార్జి కుందురు నాగార్జునరెడ్డి, కనిగిరి ఇన్‌ఛార్జి నారాయణ యాదవ్, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి, మాజీ ప్రభుత్వ సలహాదారులు, జూపూడి ప్రభాకర్, లీడ్ క్యాప్ మాజీ చైర్మెన్ కాకుమాను రాజశేఖర్, మాదిగ కార్పొరేషన్ మాజీ చైర్మన్ కనకారావు మాదిగ, రెడ్డి కార్పొరేషన్ మాజీ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి, పిడిసిసి బ్యాంక్ మాజీ ఛైర్మెన్ బన్ని, ఒంగోలు పట్టణ అధ్యక్షులు శంకర్, తదితరులు ఉన్నారు. కార్యక్రమానికి ముందుగా కలెక్టరేట్ వద్ద గల వైయస్సార్ విగ్రహానికి నాయకులు, పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.








## విదేశీ పెట్టుబడిదారులతో సమావేశమైన మంత్రి గొట్టిపాటి రవి కుమార్

(షణ్ముఖ వెలుగు, అమరావతి, డిశంబర్ 13)

మంత్రి గొట్టిపాటి రవి కుమార్ విదేశీ పెట్టుబడిదారులతో సమావేశమయ్యారు. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలను పెట్టుబడిదారులకు మంత్రి వివరించారు. పునరుత్పాద రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తల ఆసక్తి సోలార్, చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి, సోలార్ ప్యానెల్ల తయారీ రంగాల్లో పెట్టుబడులు పెట్టుబడిదారుల్లో ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ ధైర్యం నింపిందన్నారు పారిశ్రామికవేత్తలు. ప్రస్తుతం విదేశీ సంస్థలు ఏపీ వైపు చూస్తున్నాయన్నారు పెట్టుబడిదారులు. గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం పెట్టుబడిదారులును బెదిరించి వెళ్లగొట్టిందని , కూటమి ప్రభుత్వం పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రయత్నిస్తుందని, విదేశీ పెట్టుబడిదారుల్లో ధైర్యం నింపే ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఇన్వెస్టర్స్ కు కేరాఫ్ అడ్రెస్ గా ఏపీని నిలుపుతామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు.

## శభాష్ అన్సారియా..!

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 13)

ప్రకాశం జిల్లా విజన్ డాక్యుమెంట్ 2047కు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేక ప్రశంస లభించింది. స్వర్ణాంధ్ర - 2047 విజన్ డాక్యుమెంటును రూపొందిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఈ క్రమంలో జిల్లాల వారీగా విజన్ డాక్యుమెంట్లను కోరింది. ఈ నేపథ్యంలో అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో జరిగిన కలెక్టర్ల సదస్సు రెండో రోజున ప్రకాశం జిల్లాలో అభివృద్ధికి ఉన్న అవకాశాలు, రంగాలవారీగా దృష్టి సారించాల్సిన అంశాలు, వాటి సాధనకు చేపట్టాల్సిన చర్యలను ప్రస్తావిస్తూ కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ రెండో స్థానంలో నిలిచింది. దీర్ఘ దృష్టితో ఈ డాక్యుమెంటును సమగ్రంగా రూపొందించారంటూ కలెక్టర్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ప్రత్యేకంగా ప్రశంసించారు. జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తెచ్చేలా విజన్ డాక్యుమెంటును రూపొందించిన కలెక్టర్‌కు జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ, డిఆర్ఓ బి చిన ఓబులేసు, అన్ని శాఖల జిల్లా అధికారులు అభినందనలు తెలియజేశారు.






## మాజీ సిఐడి అదనపు ఎస్పీ విజయ్‌పాల్ రెండు రోజులు పోలీస్ కస్టడీ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిశంబర్ 13)

రఘురామ కృష్ణమ రాజు కస్టోడియల్ టార్చర్ కేసుకి సంబంధించి మాజీ సిఐడి అదనపు ఎస్పీ విజయ్ పాల్ ఏ4 నిందితుడిగా విచారణ ఎదుర్కొంటున్నారు. ఇటీవలి కాలంలో దర్యాప్తుకి సహకరించ పోవటంతో విజయ్ పాల్ నీ అరెస్ట్ చేసి గుంటూరు కోర్టు లో హాజరు పరిచారు. అనంతరం మరల న్యాయస్థానంలో కస్టోడియల్ పిటిషన్ వేయటంతో రెండు రోజులు ఒంగోలు పోలీస్ కస్టడీకి న్యాయస్థానం అనుమతించింది. దీంతో శుక్రవారం, శనివారం విచారించడానికి ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి అనంతరం ఎస్పీ ఆఫీసులో దర్యాప్తు అధికారి ఒంగోలు ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ముందు హాజరు పరిచారు. ఉదయం నుండి జరుగుతున్న విచారణ అనంతరం మరల తాలూకా పోలీస్ స్టేషన్‌కి తీసుకొచ్చారు.





